

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 19-03-2026 సంపుటి : 07 సంచిక 298 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించొచ్చు: సీఎం



అమరావతి, మార్చి 18: దివ్యాంగ శక్తి పథకం ద్వారా లక్షల మందికి మేలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగ శక్తి పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్ధిదారులతో సీఎం మాట్లాడారు.ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పుకొచ్చారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో ప్రయాణించటం ఆనందంగా ఉందని అన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లను అందించామని గుర్తుచేశారు. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




## విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం: అశ్వినీ వైష్ణవ్



ఢిల్లీ, మార్చి 18 : విశాఖపట్నం రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఈరోజు(బుధవారం) లోక్‌సభలో ఆయన మాట్లాడారు. వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని ఆగస్టు 2024లో ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు అప్పగించిందని ప్రస్తావించారు. సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 2025 జనవరిలో ఈ జోన్‌కు శంకుస్థాపన జరిగిందని.. ప్రస్తుతం ప్రధాన కార్యాలయ భవన పునాది పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఎఓఖీఆం భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు.రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009-2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025- 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్ల) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ - గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ - గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం



**వాణిజ్య, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్.**

**జోహారపురం డంపింగ్ యార్డు శుభ్రతకు శ్రీకారం.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



కర్నూలు, మార్చి18:-చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్ పేర్కొన్నారు.బుదవారం సాయంకాలం కర్నూలు మండలం జోహారపురం గ్రామంలోని 19 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉన్న డంపింగ్ యార్డులో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంయుక్తంగా ప్రారంభించారు. ఆధునిక యంత్రాలను వినియోగిస్తూ శుభ్రత పనులను వేగవంతంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ... గతంలో జోహారపురం గ్రామాన్ని "జహారాపురం డంపింగ్ యార్డ్"గా పిలిచే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను ఇప్పటికే 50 నుండి 60 శాతం వరకు తొలగించామని తెలిపారు. గతంలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం మరింత వేగవంతంగా కొనసాగిస్తూ పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. జోహారపురంలో ఉన్న ఈ 19 ఎకరాల భూమి అత్యంత విలువైనదిగా ఉండి, ఎకరానికి సుమారు రూ.50 కోట్ల విలువ ఉందని, మొత్తం భూమి విలువ దాదాపు రూ.1000 కోట్లకు చేరుకుంటుందని మంత్రి తెలిపారు. ఇంత విలువైన భూమి చాలా కాలంగా చెత్తతో నిండిపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ సమస్యను పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి చెత్త తొలగింపునకు రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డులో ఉన్న లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను రెండు నెలల వ్యవధిలో పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు. చెత్త తొలగింపు అనంతరం ఈ భూమిని మున్సిపల్ కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా వినియోగంలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజలు ఆశీర్వదిస్తే మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను చేపడతామని మంత్రి టి.జి. భరత్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ...జోహారపురం గ్రామంలోని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను ఆధునిక యంత్రాల సహాయంతో రెండు నెలల వ్యవధిలో పూర్తిగా తొలగించి పరిసరాలను శుభ్రంగా మార్చుతున్నామని కలెక్టర్ తెలిపారు. శుభ్రత కార్యక్రమం పూర్తయిన అనంతరం ఈ స్థలాన్ని పచ్చదనంతో నింపేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గుర్రప్ప యాదవ్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 'దివ్యాంగ శక్తి' పథకంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు



శ్రీకాకుళం, మార్చి 18: రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణస్తూ ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది. ఇప్పటివరకు దాదాపు 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారంటే ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం 12.70 లక్షల మంది దివ్యాంగులు ఉండగా.. ప్రస్తుతం 2 లక్షల మంది మాత్రమే పాస్‌లు కలిగి ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వారందరికీ పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం బస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వంద శాంతం మందికి పాస్‌లు అందజేసేలా ప్రక్రియను సరళీకరణ చేస్తాం' అని అన్నారు.




# సంపాదకీయం

గురువారం 19-03-2026

## నట్టింట్లో కల్తీ రక్కసి

భారతదేశంలో ఆహార కల్తీ రక్కసి కోరలు చాస్తున్నది. యేటా దేశవ్యాప్తంగా కల్తీ ఆహారం కారణంగా సుమా రు 70 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారనే చేదు నిజాన్ని గణాంకాలు వెల్లడిస్తు న్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం.. భారత్‌లో యేటా 10 కోట్ల మంది కల్తీ ఆహారం తీసుకుని అనారోగ్యానికి గురవుతున్నారు. ఇందులో 20 శాతం మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఫలితంగా నిల్వ ఉంచిన కలుషిత ఆహారం కొనుక్కుని తిని మరీ ప్రజలు రోగాలను కొనితెచ్చుకుంటున్నారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఆహార భద్రతా ప్రమాణా ల అమలులో ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్ల కాలం లో అట్టడుగు స్థానానికి పడిపోయింది. తెలు గు రాష్ట్రాల్లో పాల కల్తీ నిరంతరాయంగా సాగుతున్న ఒక ప్రమాదకర వ్యాపారంగా మారింది. పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి రోజూ వినియోగించే పాలు ఇప్పుడు విషపూరిత రసాయనాలతో నిండిపోతున్నాయి. పాల సాంద్రత పెంచేందుకు గంజి పొడిని వాడుతున్నారు.వంటగదిలో నిత్యం వినియోగించే పదార్థాలు, మసాలాలన్నీ ఇప్పుడు కల్తీ కాటుకు గురవుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు ప్రధాన పట్టణాల్లో తరచూ 'కల్తీ'కారుల అక్రమాలు వెలు గు చూడటం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల మైలార్‌దేవ్‌పల్లి, లాలాగూడల్లో అపరిశుభ్ర వాతావరణంలో తయారవుతున్న కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ కేంద్రాలపై పోలీసులు జరిపిన దాడులు ఒక ఎత్తయితే, బంజారాహిల్స్ వంటి సంపన్నుల నివాస ప్రాంతంలో 'ఫ్రైడ్ డెయిరీ' పేరిట సాగుతున్న కల్తీ నెయ్యి దందా మరో ఎత్తు.కేవలం అల్లం వెల్లుల్లి, నెయ్యి మాత్రమే కాదు.. మనం నిత్య ఇంట్లో వినియోగించే పాలు, కారం, నూనె నుంచి టీ పొడి చివరకు.. ప్రతీది నకిలీమయం అవుతుండటం ఆందోళనకరం. శంషాబాద్ జోన్ పరిధిలోని జల్‌పల్లి, పహాడీషరీఫ్ ప్రాంతాల్లో పట్టుబడి న కల్తీ పదార్థాల తయారీ కేంద్రాలను పరిశీలిస్తే, ఆహార భద్రత ప్రమాణాలను గాలికొదిలేసి, లాభార్జనే ధ్యేయంగా దందా సాగినట్లు స్పష్టమ వుతున్నది. కల్తీల వెనుక వాస్తవాలు అత్యంత దారుణంగా ఉన్నాయి.అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీలో అక్రమార్కులు కుళ్లిన అల్లం, తక్కువ నాణ్యత గల వెల్లుల్లికి తోడు.. జిగురు కోసం ప్రమాదకరమైన 'ఎక్స్‌జన్ గమ్ పౌడర్', రంగు కోసం సింథటిక్ రసాయనాలు, నిల్వ ఉ ండటానికి అధిక మోతాదులో సిట్రిక్ యాసిడ్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ఈ పదార్థాలు మనిషి శరీరంలోకి వెళితే జీర్ణకోశ వ్యాధుల నుంచి మొదలుకొని దీర్ఘకాలంలో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉ ంది.కల్తీ నెయ్యి విషయానికొస్తే, అక్రమార్కులు తక్కువ ధరకు లభించే పామాయిల్, డాల్డా, హైడ్రోజనేటెడ్ వెజిటబుల్ ఫ్యాట్స్‌ను ఆవు, గేదె పాల మీగడలో కలిపి తమదే స్వచ్ఛమైన నెయ్యి అని మార్కెట్లోకి వదులుతున్నారు. పాల ను చిక్కగా మార్చేందుకు వీరు యూరియా, డిటర్జెంట్ పొడి, గ్లూకోజ్, స్టార్చ్ పౌడర్లు వాడుతున్నట్లు తేలింది. ఈ నెయ్యిని వినియోగిస్తే కాలేయం దెబ్బతినడం, మూత్రపిండాల వైఫల్యం, గుండె సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అసలు ఈ కల్తీ మహమ్మారి ఇంతలా వేళ్లూనుకోవడానికి మారుతున్న జీవనశైలే ప్రధాన కారణమని విశ్లేషకులు చెప్తున్నారు. ఆధునిక కాలంలో 'ఇన్‌స్టంట్ ఫుడ్'పై మోజు, ఏ వంట అయి నా త్వరగా సిద్ధమైపోవాలనే ఆతృత.. కల్తీ కేటుగాళ్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇంట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసుకునే ఓపిక లేకపోవడం, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్ ద్వారా వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్ల వెంట పడటం వల్ల మనం తెలియకుండానే విషాన్ని కొని తెచ్చుకుంటున్నాంతక్కువ ధరకే దొరుకుతున్నాయని నాణ్యతను పట్టించుకోకుండా రోడ్డు పక్కన విక్రయించే విడి అల్లం పేస్ట్‌లు, లోకల్ బ్రాండ్ నెయ్యి ప్యాకెట్లను ఆశ్రయించడం ప్రాణాంతకం. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో లాభాల కోసం ఇలాంటి కల్తీ ఉత్పత్తులనే వాడుతున్నట్లు యంత్రాంగం విచారణలో తేల డం గమనార్హం. కేవలం పోలీసుల దాడులు, అరెస్టులతోనే ఈ వ్యవస్థ ప్రక్షాళన కాదు. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలిసాధ్యమైనంత వరకూ ఇంట్లో తయారు చేసుకునే పదార్థాలనే, వినియోగించు కోవడం ఉత్తమం. అధిక లాభాల కోసం సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ ముఠాలపై ప్రభుత్వాలు కఠిన చట్టాలను ప్రయోగించి, కల్తీ మహమ్మారికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పాలు తెల్లగా కనిపించేందుకు అక్రమార్కులు వైట్ పెయింట్ ను ఉపయోగిస్తున్నారు. నిల్వ ఉంచేందుకు ఫార్మాలిన్ వంటి రసాయనాలను వాడుతున్నారు. కేవలం లాభాపేక్షే ధ్యేయంగా నకిలీ పాల రైతులు అవతారమెత్తి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఒక పాడి గేదె పెంపకం దారు వద్ద రెండు మూడు గేదె లు ఉంటే 20 నుంచి 30 మంది వినియోగదారులు ఉంటున్నారు.ఈ అదనపు పాలు ఎక్కడ నుంచి వస్తున్నాయో దేవుడికే తెలియాలి. బజారుకొకటి ఉంటున్న ప్రైవేట్ పాల కేంద్రాలు కాన్ల కొద్దీ పాలను విక్రయిస్తున్నాయి. ఈ కేంద్రాల్లో యూరియా బస్తా ల నిల్వలు కనిపిస్తున్నాయి. పంటలకు దొరకని యూరియా ఇక్కడ నిల్వ ఉండటం వెనుక అసలు పరమార్థం ఇదే.ల కల్తీ కోసం అక్రమార్కులు యూరి యా, ఫార్మాలిన్, డిటర్జెంట్లు, అమ్మోనియం సల్ఫేట్, కాస్టిక్ సోడా వంటి భయంకరమైన రసాయనాలను ఉ పయోగిస్తున్నారు. పాల సాంద్రతను పెంచేందుకు గంజి పొడిని కలుపుతున్నారు. నీళ్లు కలిపిన పాలు చిక్కగా కని పించేందుకు సబ్బును ఉపయోగిస్తున్నారు. వైట్ పెయింట్ ని పాలలో కలపడం కల్తీ దారుల మితిమీరిన తెలివికి నిదర్శనం. వీటివల్ల మూత్రపిండాల వ్యాధులు, క్యాన్సర్, జీర్ణకోశ సమస్యలు తలెత్తుతున్నాయి. ఫార్మాలిన్ రసాయనం కాలేయం, మూత్రపిండాలపై హానికరమైన ప్రభావాన్ని చూపు తుంది.పాలలో లాక్టోమీటర్ పరీక్షలతో కూడా గుర్తించలేని విధంగా కార్బోహైడ్రేట్లు కలుపుతున్నారు. ఇంతటి ప్రమాదకర స్థితి నుంచి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆహార భద్రతా శాఖతో తరచూ ఆకస్మిక దాడులు నిర్వహించి కల్తీకి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి.

## ప్రభుత్వం మాట నమ్మి పంట మార్పిడి కింద 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు.

పంట మార్కెట్‌కు వచ్చి 15 రోజులవుతున్నా.. ఇంకా కొనుగోలు కేంద్రాలు తెరవని రాష్ట్ర ప్రభుత్వం

.రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను దళారులకు రూ. 1600-1700 కే అమ్ముకుంటున్న రైతులు.

బడ్జెట్లో ఊదరగొట్టిన పంటల బీమా ఊసే లేదు.

రెండేళ్లుగా రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ జాడే లేదు

.వర్షాల నష్టంపై అన్ని జిల్లాల నుంచి నివేదికలు తెప్పించుకుని వెంటనే ఎన్యూమరేషన్ చేయాలి.

నష్టపోయిన రైతులకు తక్షణమే ఇన్‌ఫుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలి

.వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనాలని బీఆర్ఎస్ డిమాండ్

.రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు.తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోంది.మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణం. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు.పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోంది. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా? ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలి.ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది.బడ్జెట్లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదు.గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదు.అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలి. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలి. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పక్షాన వ్యవసాయ శాఖ మంత్రిని డిమాండ్ చేస్తున్నాం.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

### అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్

నిజామాబాద్, మార్చి 18 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, తాగునీటి సరఫరా, గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులు, యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ళ నిర్మాణాలు, ఎరువుల పంపిణీ, పంటలకు సాగు నీటి లభ్యత తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష జరిపారు. ఒక్కో



నియోజకవర్గం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉ న్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి కనిపించడం లేదని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేలా కృషి చేస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెరగాలని, ప్రభుత్వం మలి విడత మంజూరీలు ఇచ్చేందుకు సన్నద్ధం అయినందున మొదటి విడత ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని అన్నారు. ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఉన్నా, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. కాగా, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాలికాబద్ధంగా వ్యవహరించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. కొత్తగా బోర్లు వేయడం కంటే, ఉన్న వాటినే ఫ్లషింగ్ చేయించడం, అవసరమైన మరమ్మతులు జరిపించాలని హితవు పలికారు. పైప్ లైన్ నిర్మాణాలను పూర్తి చేయించాలని, ప్రతి నివాస ప్రాంతానికి మిషన్ భగీరథ శుద్ధి జలాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇదిలాఉండగా, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, సాగు నీటి సమస్య సైతం తలెత్తకుండా చూడాలన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టు వరకు పంటలకు సాగు జలాలు చేరేలా అవసరమైన చోట కాల్వలకు మరమ్మతులు జరిపించాలని అన్నారు. పంటల మార్పిడి విధానం పాటించేలా రైతులలో అవగాహన పెంపొందించాలని, ఆరుతడి పంటల సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కాగా, భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలలో పంట పొలాలలో ఏర్పడిన ఇసుక మేటలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాల కోసం చేపట్టాల్సిన పనులను నాణ్యతతో పక్కాగా చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు అవసరమైన స్థలాల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ మధుసూదన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీ.ఆర్.డీ.ఓ సాయగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టు పురుగుల పెంపకంతో రైతులకు లాభాలు : కలెక్టర్ చంద్రశేఖర్

నల్లగొండ, మార్చి 18 : పంట మార్పిడిలో భాగంగా రైతులు పట్టు పురుగుల పెంపకంపై దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. నల్లగొండ జిల్లా పట్టు పురుగుల పెంపకానికి అన్ని రకాల అనుకూలమని, ప్రభుత్వ చేయూత, నూతన సాంకేతికతతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. బుధవారం కనగల్ మండలం నరసింహపురంలో రైతు పుండరీకం సాగు చేస్తున్న పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని అయన సందర్శించారు. పట్టు పురుగుల పెంపకానికి ఉపయోగపడే భూములు, విస్తీర్ణం, పెట్టుబడి ఖర్చు, వాతావరణ అనుకూలత, కూలీలు తదితర వివరాలను రైతు పుండరీకంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పట్టు పురుగుల పెంపకం రైతు మాట్లాడుతూ.. పట్టు పురుగుల పెంపకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయని, ఒక ఎకరాకు పెట్టుబడి రూ.8 లక్షల నుండి 10 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం 8 పంటలు తీయవచ్చుని, ఒక పంటకు రూ.లక్ష నుండి రూ.4 లక్షల వరకు ఆదాయం వచ్చిన సందర్భాలు ఉన్నట్లు చెప్పారు. తాను రెండు ఎకరాల్లో పట్టు పురుగుల పెంపకం చేపట్టడం జరిగిందని, 2017లో పట్టు పురుగుల పెంపకం ప్రారంభించి ఇప్పటివరకు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం 50% , రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం సబ్సిడీ ఇస్తుందని, రైతులకు మంచి లాభదాయకంగా ఉంటుందన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టుపురుగుల పెంపకానికి ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించాలని, ఏప్రిల్ 2న గ్రామాలలో నిర్వహించే ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక గ్రామసభలలో పట్టుపురుగుల తోటల పెంపకానికి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

## భారత్‌లో అరెస్టయిన అమెరికా కిరాయి సైనికుడు మ్యాథ్యూ వాన్‌డైక్



అమెరికా కిరాయి సైనికుడు మాథ్యూ వాన్‌డైక్ ను భారత్‌లో అరెస్ట్ చేశారు. అతడితోపాటు మరో ఆరుగురు ఉక్రెయిన్ జాతీయులు ప్రస్తుతం జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) అదుపులో ఉన్నారు. వారు పర్యాటక వీసాపై దేశంలోకి అక్రమంగా ప్రవేశించి, భారత్ వ్యతిరేక సంస్థలతో పనిచేస్తున్నారని ఎన్ఐఏ వెల్లడించింది.మాథ్యూ వాన్‌డైక్ అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రానికి చెందినవాడు. అతను తనను తాను ఒక అంతర్జాతీయ వ్యాపారవేత్తగా, సైనికుడిగా, వార్ కరస్పాండెంట్‌గా, కాలమిస్ట్‌గా వెబ్‌సైట్‌లో పేర్కొన్నాడు. ది బాల్టిమోర్ ఎగ్జామినర్ మీడియా సంస్థకు వార్ కరస్పాండెంట్ (యుద్ధవార్తలను కవర్ చేసే జర్నలిస్ట్) గా పనిచేసినప్పుడు.. ఇరాక్‌లో అమెరికా దళాలతో కలిసి ఉన్నాడు. తాను లిబియా విప్లవంలో పాల్గొన్నానని, అప్పుడు పట్టుబడి జైలుశిక్ష అనుభవించానని చెబుతుంటాడు.అతను ఒక మిలిటరీ కాంట్రాక్ట్ కంపెనీ సన్స్ ఆఫ్ లిబర్టీ ఇంటర్నేషనల్ (ఎస్ఓఎల్ఐ) ను స్థాపించాడు. తన సంస్థ ఎస్ఓఎల్ఐ ఉగ్రవాదం, అణచివేత పాలనకు వ్యతిరేకంగా పోరాతున్న వారికి ఉచిత భద్రత, శిక్షణ అందించే లాభాపేక్ష లేని సంస్థ అని పేర్కొన్నాడు. డ్రోన్ వార్‌ఫేర్ ట్రెయినింగ్, అక్రమంగా సరిహద్దు దాటడానికి ప్రయత్నించడం, ఈశాన్య భారత్‌కు సమీపంలో చురుగ్గా ఉన్న సాయుధ గ్రూపులతో సంబంధాల నేపథ్యంలో ఎన్ఐఏ అతడిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నేరం కింద కేసు నమోదు చేసింది.ఉగ్రవాద చర్యలకు ప్రేరేపించడం, కుట్రపన్నడం వంటి అభియోగాలు నమోదైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వెల్లడయ్యాయి. నిందితులు వేర్వేరు తేదీల్లో సరైన పత్రాలు లేకుండానే భారత్‌లోని మిజోరాం రాష్ట్రానికి చేరుకున్నారు. అక్కడి నుంచి మయన్మార్‌లోని సైనిక పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న గ్రూప్‌లకు డ్రోన్ వార్‌ఫేర్ ట్రెయినింగ్ ఇవ్వాలన్నది వీరి లక్ష్యమని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి.

## ఆరోపణలు ఇక్కడ.. విచారణ అక్కడ.. యూజీడీ అక్రమాల ఫిర్యాదులపై దర్యాప్తు షురూ

కోల్ సిటీ, మార్చి 18 : రామగుండం కార్పొరేషన్‌లో యూజీడీ టెండర్లు, నిర్మాణం పనుల్లో అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగాయన్న ఫిర్యాదులపై ప్రాథమిక దర్యాప్తు మొదలైంది. ఈ మేరకు వరంగల్ రీజియన్ ఆర్డీ షాహిద్ మసూద్ ఎదుట విచారణకు హాజరయ్యేందుకు రామగుండం కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి ఏఈలు బుధవారం బయలుదేరి వెళ్లారు. నగర పాలక సంస్థ కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ సూచనల మేరకు డిప్యూటీ ఈఈ శాంతి స్వరూప్, ఏఈలు ఎండీ ఖాజా జమీల్ అహ్మద్, బీ.చంద్రమౌళి, సయ్యద్ మీర్ అహ్మద్ షోయబ్ లు టెండర్ల



నిర్వహణ, పనులకు సంబంధించిన రికార్డులను తీసుకొని వెళ్లారు.కాగా, స్టాంప్ డ్యూటీ ఫండ్ కు సంబంధించిన రూ.13.7 కోట్ల నిధులను 7 ప్యాకేజీలుగా విభజించి యూజీడీ పనులకు వినియోగించారనీ.. పైగా అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై తక్కువ పర్సెంటీజీలతో కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకున్నారనీ, భూగర్భ డ్రైనేజీ పనుల్లో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదంటూ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు విజిలెన్స్ ఉన్నతాధికారులకు గత డిసెంబర్ 1న ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో విజిలెన్స్ శాఖ ఆదేశానుసారం వరంగల్ ఆర్డీ షాహిద్ మసూద్ ప్రాథమిక విచారణ నిమిత్తం ఈనెల 11న రామగుండం నగర పాలక సంస్థకు నోటీసులు పంపించారు. దీంతో బుధవారం ఆర్డీఎంఏ కార్యాలయంలో జరిగే విచారణకు హాజరయ్యేందుకు కార్పొరేషన్ ఏఈలు వెళ్లారు. అలాగే ఫిర్యాదుదారు సుమలత రాజుకు సైతం విచారణకు హాజరై తమ వాదనలు వినిపించాలని సమాచారం అందించారు. ఐతే ఇక్కడి అధికారులు, కాంట్రాక్టర్లపై చేసిన ఫిర్యాదులకు వరంగల్‌లో విచారణ చేపట్టడం గమనార్హం.విచారణకు హాజరయ్యేందుకు వెళ్లిన అధికారుల వద్ద ఆర్డీ అడిగిన దాంట్లో ఏ ఒక్కటైనా లేకపోతే మళ్లీ వాయిదా పడే అవకాశం లేకపోదు. మొత్తానికి యూజీడీ వివాదంపై విచారణ జరుగుతుండటంతో రామగుండం బల్దియాలో చర్చనీయాంశమైంది. కాగా ఇదే వివాదంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ శిఖా గోయెల్‌కు మరో ఫిర్యాదు కూడా వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయమై వరంగల్ ఆర్డీ షాహిద్ మాసూద్‌ను వివరణ కోరగా.. ప్రాథమిక విచారణ ప్రక్రియ పూర్తయిందని.. నివేదికలను డీఎంఏకు సమర్పించాక తుది చర్యలకు పరిశీలిస్తారని స్పష్టం చేశారు.

## పులిని బంధించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలి : మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

జగిత్యాల : చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలం గంగారాం తండాలో పులి సంచారంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. పులిని అటవీశాఖ అధికారులు వెంటనే బంధించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత, బీఆర్ఎస్ నాయకులు బుధవారం జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.గత ఏడాది కాలంగా చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల మండలం, సిరిసిల్ల, సిద్దిపేట, భువనగిరి ప్రాంతాలలో పులి సంచరిస్తూ సుమారు 20 పశువులను చంపి తిన్నదని అన్నారు. గత నాలుగు రోజులుగా కొడిమ్యాల ప్రాంతంలో తిరుగుతున్న పులిని పట్టుకోవడానికి అధికారులు సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.సీసీ కెమెరాల్లో పులి కదలికలు స్పష్టంగా రికార్డు అయినా, పులి సంచారం నిర్ధారణ అయినా కూడా అధికారులు కేవలం నామమాత్రంగా వచ్చి వెళుతున్నారని ఆరోపించారు.

# మంత్రివర్గ మార్పులపై ఊహాగానాలు

విజయవాడ, మార్చి 18, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన మంత్రివర్గంలో భారీ మార్పులు చేపట్టబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడానికి, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టేందుకు సీఎం సిద్ధమవుతున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయిముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలనలో ఎప్పుడూ క్రమశిక్షణకు, పనితీరుకు పెద్దపీట వేస్తారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరుపై ఆయన సంతృప్తిగా లేరని, అందుకే సుమారు 10 మంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారిని పదవుల నుండి తొలగించడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.ప్రధానంగా మంత్రుల పనితీరును అంచనా వేయడానికి కొన్ని కీలక ప్రమాణాలను ఆయన ప్రాతిపదికగా తీసుకుంటున్నట్టు సమాచారం. ముఖ్యంగా మంత్రులు తమకు కేటాయించిన శాఖలపై ఎంతవరకు అవగాహన కలిగి ఉన్నారు? ఎంతమేరకు పట్టు సాధించారని బేరీజు వేస్తున్నారు. పాలనలో అధికారులతో కలిసి ఎలా పని చేస్తున్నారు? ఎన్ని సమీక్షా సమావేశాలు నిర్వహించారు? కేంద్ర ప్రభుత్వం నుండి తమ శాఖలకు రావాల్సిన నిధులను రాబట్టడంలో ఎంతవరకు సఫలీకృతులయ్యారు? ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ఏ మేరకు కృషి చేశారు? ఎన్ని ప్రెస్ మీట్స్ నిర్వహించి ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొట్టారు? .. లాంటి అంశాలపై చంద్రబాబు నివేదికలు రెడీ చేస్తున్నట్టు తెలుస్తోంది.ప్రతి మంత్రికీ ఒక ప్రోగ్రెస్ కార్డ్ సిద్ధమవుతోంది. ఈ నివేదికలు కేవలం పైపైన పరిశీలనతో కాకుండా, ప్రతి నిమిషం వారి పనితీరును పర్యవేక్షించి తయారు చేస్తున్నారు. ఈ రిపోర్టుల ఆధారంగానే ఎవరిని కొనసాగించాలి, ఎవరికి ఉద్వాసన పలకాలి అనే విషయంలో సీఎం ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. ఈ పరిణామం ప్రస్తుతం ఉన్న చాలా మంది మంత్రులకు నిద్ర లేకుండా చేస్తోంది.ఈసారి జరగబోయే మార్పుల్లో లోకేశ్ టీంకు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని, లోకేష్‌కు అండగా ఉండేలా ఉత్సాహవంతులైన నాయకులకు, యువకులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది. లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే వారికే ఈసారి పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం.ఈ మంత్రివర్గ మార్పులు కేవలం పరిపాలన కోసమే కాకుండా, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఉంటాయని తెలుస్తోంది. ఎన్నికలకు వెళ్లే ముందు బలమైన టీమ్‌ను సిద్ధం చేసుకోవడం చంద్రబాబు వ్యూహం. ఉగాది పండుగ నాటికి లేదా మరో రెండు మూడు నెలల్లో ఈ మార్పులు ఉండవచ్చని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే అధికారికంగా కేబినెట్ మార్పులు, చేర్పులకు సంబంధించి ఎలాంటి సమాచారమూ లేదు.మొత్తానికి ఏపీ క్యాబినెట్‌లో రాబోయే మార్పులు కేవలం వ్యక్తుల మార్పు మాత్రమే కాదు, అది ప్రభుత్వ పనితీరులో వేగాన్ని పెంచే ప్రయత్నం. 10 మంది మంత్రుల శాఖల మార్పు, కొత్త రక్తానికి అవకాశం ఇవ్వడం ద్వారా పాలనలో కొత్త ఉత్తేజాన్ని తీసుకురావాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రోగ్రెస్ కార్డ్ రాజకీయాల్లో ఎవరి భవిష్యత్తును నిర్ణయిస్తుందో వేచి చూడాలి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నారా లోకేశ్ ఒకరకంగా భావి నేతగా అవతరిస్తున్నారు. నారా లోకేశ్ విభిన్నశైలిని చూసిన వారికి ఎవరికైనా త్వరలోనే ఆయన కీలక పదవి అధిష్టించే అవకాశముందని అంచనా వేస్తారు. ఎవరైనా అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను ఎత్తి చూపేవారిని శత్రువులుగా చూస్తారు. వైసీపీ హయంలో సమస్యలు చెప్పిన వాళ్లపై టీడీపీ ముద్ర వేసి వేధించారు. కానీ ఇక్కడ నారా లోకేశ్ మార్పు చూపిస్తున్నారు. సమస్యలను ప్రస్తావించడాన్ని ఓ సానుకూల విషయంగా చూసి వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కోణంలో మన్యంలో సమస్యలపై జాతీయ మీడియా కథనాలు వచ్చినా.. గుంటూరులో డ్రైనేజీ సమస్య గురించి ఓ మహిళ చెప్పినా? ఉద్దేశపూర్వకంగా చేశారని తెలిసినా.. మధ్యాహ్నభోజనం అంశంపై ఓ వీడియోలో విద్యార్థుల ఆగ్రహం గురించి తెలిసినా..ఆయన చాలా పాజిటివ్ గా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు.సాధారణంగా అధికారంలో ఉన్నవారు తమ వైఫల్యాలను ఎత్తిచూపే వారిని రాజకీయ శత్రువులుగా చూస్తుంటారు. కానీ, ఇప్పుడు నారా లోకేశ్ దానికి విభిన్నంగా వ్యవహరిస్తున్నారు.. తన వద్దకు వచ్చే విమర్శలను, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను ఆయన ఒక ఫీడ్‌బ్యాక్ గా స్వీకరిస్తున్నారు. సమస్య ఎక్కడ ఉన్నా, అది ఎవరు చెప్పినా.. దాని వెనుక రాజకీయం ఉందా లేదా అని చూడకుండా పరిష్కారం వైపే అడుగులు వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా దేవునిచెరువు పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగ్గా లేదని విద్యార్థులు ఆహారాన్ని చెత్తబుట్టలో పోస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై లోకేష్ స్పందించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు జరిగితే సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తారు, కానీ లోకేష్ మాత్రం నిస్సంకోచంగా క్షమాపణలు చెప్పారు. బిడ్డలకు నాణ్యమైన ఆహారం అందకపోవడం నా బాధ్యతారాహిత్యం అని పేర్కొంటూ వెంటనే సంబంధిత ఏజెన్సీని తొలగించి, హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయించారు. ఒక మంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పడం రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయమని కూడా అంటున్నారునారా లోకేశ్ విషయంలో కూటమి పార్టీల మధ్య కూడా భిన్నాభిప్రాయాలు ఏమీ లేనట్లే కనిపిస్తుంది. నారా లోకేశ్ పర్యవేక్షణలోనే పరిపాలన నడుస్తుందని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలకు తెలుసు. కానీ వారు మాత్రం దానిని పాజిటివ్ గానే తీసుకుంటున్నారు. ఎటూ జరిగేది అదేనని, అత్యధిక స్థానాలతో అధికారంలో ఉన్న టీడీపీలో నాయకత్వ బాధ్యతను ఎవరికి అప్పగించాలన్నది ఆ పార్టీ నేతల ఇష్టమన్న అభిప్రాయానికి వచ్చేసినట్లు కనిపిస్తుంది. లోకేష్ అనుసరిస్తున్న ఈ సరికొత్త పంథాను జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కూడా మనస్ఫూర్తిగా ప్రశంసించారు. విమర్శలను స్వీకరించి, వాటిని పరిష్కరించే విషయంలో నారా లోకేశ్ చూపిస్తున్న పరిణతి రాజకీయాల్లో గొప్ప మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద నారా లోకేశ్ అందరి అనుమతితోనే త్వరలోనే కీలక పదవి చేపట్టే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు.

# కూటమిని చీల్చేదెలా...

నెల్లూరు, మార్చి 18, (న్యూస్ పల్స్) కూటమిని విడగొడితేనే రాజకీయ భవిష్యత్ అని వైసీపీ గట్టి నమ్మకంతో ఉంది. పై స్థాయిలో అగ్రనేతలు అందరూ కలసిమెలిసి ఉంటున్నారు. వారి మధ్య విభేదాలు సృష్టించడం సాధ్యం కావడం లేదు. అందుకే వైసీపీ.. జనసేన బలాన్ని తగ్గించేందుకు అంబటి రాంబాబు అస్త్రాన్ని ప్రయోగించింది. కాపు వర్గంలో చీలిక తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అదే సమయంలో వైసీపీకి అది పెద్ద అవకాశంగా స్థానిక ఎన్నికలు రాబోతున్నాయి. ఆ స్థానిక ఎన్నికల్లో మూడు పార్టీల క్యాడర్ ఏకాభిప్రాయంతో ఉండటం కష్టం. అందరూ అవకాశాలు కోరుకుంటారు. ఇలాంటి సమయంలో ఆ పార్టీల మధ్య చిచ్చు పెట్టడానికి కావాల్సినంత సరుకు లభిస్తుంది. దీన్ని ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపైనే వైసీపీ ప్రణాళికలు ఉండే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం గెలుపు ఓటముల కన్నా వ్యూహ ప్రతివ్యూహాల పర్వం నడుస్తోంది. గత ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , తిరిగి పుంజుకోవడానికి ఒకే ఒక మార్గం ఉందని బలంగా నమ్ముతోంది. అది టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని విడగొట్టడం. అగ్రస్థాయి నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ మధ్య సయోధ్య బలంగా ఉండటంతో, వారిని విడదీయడం సాధ్యం కాదని గ్రహించిన వైసీపీ.. ఇప్పుడు తన వ్యూహాన్ని క్షేత్రస్థాయికి మళ్లించింది. కూటమికి ప్రధాన బలంగా ఉన్న జనసేన ఓటు బ్యాంక్, ముఖ్యంగా కాపు సామాజికవర్గంలో గందరగోళం సృష్టించే బాధ్యతను వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు భుజానికెత్తుకున్నారు. పవన్ కళ్యాణ్ తన సామాజికవర్గాన్ని చంద్రబాబుకు తాకట్టు పెట్టారనే పాత విమర్శకు కొత్త పదును పెడుతూ, కాపు వర్గంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం జరుగుతోంది. జనసేన బలం తగ్గితే తప్ప తమకు భవిష్యత్తు లేదని భావిస్తున్న వైసీపీ, సామాజిక సమీకరణాల ద్వారా కూటమి పునాదులను కదిలించే పనిలో పడింది. వైసీపీకి త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఒక గొప్ప అవకాశంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు సర్దుకుపోయినట్లుగా, స్థానిక ఎన్నికల్లో గ్రామ స్థాయి క్యాడర్ సర్దుకుపోవడం దాపు అసాధ్యం. ప్రతి ఊరిలోనూ మూడు పార్టీలకు చెందిన ఆశావహులు ఉంటారు. సీట్ల కేటాయింపు దగ్గర మొదలయ్యే అసంతృప్తిని క్యాష్ చేసుకోవడమే వైసీపీ అసలు ప్లాన్. ఎక్కడైతే కూటమిలో విభేదాలు వస్తాయో, అక్కడ తటస్థులను లేదా అసంతృప్త నేతలను ప్రోత్సహించడం ద్వారా చిచ్చు పెట్టాలని వైసీపీ భావిస్తోంది. వైసీపీకి ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలిచామన్న దానికంటే, కూటమి పార్టీల మధ్య ఎంత దూరం పెంచామన్నదే ప్రధానం. “కూటమిలో ఏకాభిప్రాయం లేదు అనే ముద్ర వేయగలిగితే, అది వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పెద్ద చీలికకు దారితీస్తుందని వారి నమ్మకం. క్యాడర్ స్థాయిలో గొడవలు మొదలైతే, అవి సహజంగానే పైస్థాయి నేతలపై ఒత్తిడి పెంచుతాయి. కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు, స్థానిక సీట్ల కోసం మూడు పార్టీల కార్యకర్తలు పోటీ పడుతుంటారు. అందరికీ అవకాశాలు కల్పించడం ఏ ప్రభుత్వానికైనా కష్టసాధ్యమైన పని. ఈ డిమాండ్ అండ్ సప్లై గ్యాప్‌ను వైసీపీ తన అనుకూలతగా మార్చుకోనుంది.

# ట్రాప్ లో వైసీపీ పడిందా

కాకినాడ, మార్చి 18, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల జరిగిన రెండు భారీ మానవ తప్పిదాలు రాష్ట్రాన్ని కుదిపేశాయి. వేట్లపాలెం బాణసంచా ప్రమాదంలో 28 మంది, రాజమండ్రి కల్తీ పాలు సేవించి 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మొత్తం 42 కుటుంబాల్లో తీరని వేదన మిగిల్చిన ఈ ఘటనలు రాజకీయంగా కూడా పెద్ద చర్చకు దారితీశాయి. ముఖ్యంగా వైసీపీ ఈ ఘటనల పట్ల స్పందించిన తీరు, పార్టీ అగ్ర నాయకత్వం వహించిన మౌనం ఇప్పుడు ఆ పార్టీలోనే అంతర్గత మథనానికి కారణమవుతోంది.వేట్లపాలెంలో బాణసంచా తయారీలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల 28 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరోవైపు, రాజమండ్రిలో కల్తీ పాల సరఫరా కారణంగా మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ 14కు చేరింది. ఈ ఘోరాలు జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా బాధితులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఇంతటి భారీ స్థాయిలో ప్రాణనష్టం జరిగినప్పుడు, ప్రధాన ప్రతిపక్షంగా వైసీపీ దూకుడుగా వ్యవహరించాల్సి ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో బాధితులకు భరోసా ఇవ్వడంలో పార్టీ విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వయంగా వచ్చి బాధితులను పరామర్శించి ఉంటే బాగుండేదని పార్టీ శ్రేణులే అభిప్రాయపడుతున్నాయి. గతంలో పిఠాపురంలో ఇలాంటి ప్రమాదం జరిగినప్పుడు జగన్ స్వయంగా వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మరి ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదం జరిగినా ఎందుకు స్పందించలేదనేది ప్రశ్నార్థకంగా మారింది.అయితే ఈ ఘటనలపై జగన్ కు సరైన సమాచారం లేదని కొంమంది చెప్తున్నారు. తాము జరిగిన విషయాన్ని ఎప్పటికప్పుడు పార్టీ పెద్దలకు వివరించామని, నిర్ణయం తీసుకోవాల్సింది పైస్థాయి నాయకత్వమేనని జిల్లా నేతలు వాదిస్తున్నారు. అయితే.. జిల్లా నేతలు కేవలం సమాచారం ఇచ్చి వదిలేయకుండా, పదే పదే గుర్తు చేసి ఉండాల్సిందని, వారిలో చొరవ లోపించిందని పార్టీ పెద్దలు విమర్శిస్తున్నారు. ఇక్కడ మరో వాదన కూడా వినిపిస్తోంది. గోదావరి జిల్లాల్లో పార్టీ పెద్దగా యాక్టివ్ గా లేదని, కేడర్ మొత్తం చిన్నాభిన్నమైందని కొందరు చెప్తున్నారు. అందుకే ఈ జిల్లాకు రావడానికి జగన్ ఇష్టపడలేదని పార్టీలోని కొన్ని వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారు, ప్రభావితమైన వారు వైసీపీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న సామాజిక వర్గాలేనని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. రాష్ట్రంలో ఇతర పెద్ద రాజకీయ అంశాలు లేని సమయంలో కూడా, ప్రభుత్వం విఫలమైన కోణాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైసీపీ ఆలస్యం చేసిందని పార్టీ వర్క్ షాప్ లో కూడా చర్చకు వచ్చింది.రాజకీయాలను పక్కన పెడితే, ఇంతటి భారీ మానవతా సంక్షోభం ఏర్పడినప్పుడు ప్రజల పక్షాన నిలవాల్సిన బాధ్యత ప్రతిపక్షంపై ఉంటుంది. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉన్నా, కమ్యూనికేషన్ లోపాలు లేదా వ్యూహాత్మక తప్పిదాల వల్ల వైసీపీ ఈ విషయంలో వెనకబడిందనేది స్పష్టమవుతోంది



# ఏలూరు ఎంపీ ఇరికించారా... ఇరుక్కున్నారా..

ఏలూరు మార్చి 18, ?హైదరాబాద్ మెయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్ కేసులో సంచలన వాస్తవాలు బయటికొస్తున్నాయి.. ఒక సాధారణ డిన్నర్ పార్టీ అని వెళ్ళిన ఏలూరు ఎంపీ తెలియకుండానే డ్రగ్ కేసులో ఇరుక్కుపోయారు. దీని వెనుక తీవ్రమైన కుట్ర కోణం ఉందనే వాదన తెరపైకి వచ్చింది. కనీసం సిగరెట్ కూడా తాగే అలవాటు కూడా లేని పుట్టా మహేష్ కుమార్ పై డ్రగ్స్ ఆరోపణలు రావడంతో అయన సన్నిహితులు, పార్టీ నేతలు విస్తుపోయారు. . ఒక వివాహ కార్యక్రమానికి వెళ్లాల్సి ఉన్న ఎంపీ మార్గమధ్యంలో ఫార్మ్ హౌస్ లో ఉన్న ఒక స్నేహితుడిని కలిసేందుకు ఆగారు. ఎంపీ ఫామ్ హౌస్ కి వెళ్ళిన కొద్దిసేపటికి ఈగల్ టీమ్ పోలీసులు వచ్చి డ్రగ్స్ చెకింగ్ చేయాలని చెప్పి అక్కడ ఉన్న 11 మంది వద్ద పోలీసుల సమక్షంలోనే యూరిన్ శాంపిల్ తీసుకుని రాపిడ్ టెస్ట్ చేసారు. 10 నిమిషాల తర్వాత చేవెళ్ల డీసీపీ వచ్చి ఐదుగురికి పాజిటివ్ వచ్చిందని, పుట్టా మహేష్ కుమార్ సహా మిగిలినవారికి నెగెటివ్ వచ్చిందని స్పష్టంగా ప్రకటించిన విషయం అన్ని మీడియాలలో రావడం ప్రజలంతా దానిని చూడటం అందరికి తెలిసిన విషయమే. చేవెళ్ల డీసీపీ ఏలూరు ఎంపీ వద్దకు వచ్చి మీకు నెగటివ్ వచ్చింది, మీరు కొద్దిసేపటిలో మిమ్మలిని పంపించేస్తామని కూడా చెప్పినట్లు సమాచారం. అసలైన ట్విస్ట్ ఇక్కడే మొదలయింది. ఇంతలో ఎస్పీ గిరిధర్ రంగప్రవేశం చేసారు. పుట్టా మహేష్ కు యూరిన్ టెస్ట్ లో నెగటివ్ వచ్చిన రిపోర్ట్ ను పోలీసులు ఎస్పీ ముందుంచారు. రిపోర్ట్ ను చూసిన ఎస్పీ అక్కడనుంచే ఎవరితోనో ఫోన్ లో మాట్లాడారు. మాట్లాడుతూ తలసాని శ్రీనివాస్ గారి అల్లుడు ఉన్నాడని ఫోన్ లోనే అవుతలి వ్యక్తులకు చెప్పారని తెలుస్తోంది . ఈ మాటలు అక్కడ అందరు వింటూనే ఉన్నట్లు కూడా సమాచారం . ఆ మాటలు వింటూనే ఉన్న ఎంపీ పుట్టా మహేష్.. నేను తలసాని అల్లుడిని కాదని తెలపటానికి ప్రయత్నించినట్టు తెలిసింది. కానీ ఎస్పీ ఆ మాటలు ఏవి పట్టించుకోకుండా ఫోన్ పెట్టేసిన తర్వాత మరొక ఫోన్ కూడా మాట్లాడారు. అనంతరం పోలీసులవేపు తిరిగి, యూరిన్ టెస్ట్ కచ్చితమైన రిజల్ట్ రాదు, బ్లడ్ టెస్ట్ కూడా చేస్తేనే కచ్చితమైన రిజల్ట్ వస్తుందని చెప్పి, నెగటివ్ వచ్చిన వాళ్ళతో సహ వీరందరిని ఇక్కడే ఉంచండి, బ్లడ్ శాంపిల్స్ కోసం పంపించాలని చెప్పి పక్కకు వెళ్లిపోయారు. ఎస్పీ ఆదేశాల మేరకు తెల్లవారుజామున 3 గంటల సమయంలో 11 మందిని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు.ఇక్కడే అసలైన మాయ జరిగింది. తీసుకెళ్లింది బ్లడ్ సాంపిల్స్ కోసం.. కానీ అక్కడ తీసుకుంది మళ్ళీ యూరిన్ శాంపిల్స్ మాత్రమే. ఇక్కడ కూడా 10 మంది యూరిన్ సాంపిల్స్ ఒక వైపుగా తీసుకెళ్లారు. కానీ ఎంపీ పుట్టా మహేష్ యూరిన్ శాంపిల్ మరోవైపు పంపినట్లు సమాచారం. అనంతరం ఈ 11 మందిని శంషాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. రెండవ సారి యూరిన్ సాంపిల్స్ తీసుకున్న సుమారు 5 గంటల తర్వాత, అంటే సుమారు ఉదయం 9 గంటల సమయంలోఈగల్ ఎస్పీ మీడియా ముందుకు వచ్చి, బ్లడ్ శాంపిల్స్ లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పాజిటివ్ వచ్చిందని ప్రత్యేకంగా ప్రకటించారు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే మొదటిసారి చేసిన యూరిన్ టెస్ట్ రిపోర్ట్ ను 10 నిమిషాల్లో బయటికి చెప్పగా రెండవ సారి చేసిన యూరిన్ టెస్ట్ రిపోర్ట్ 5 గంటల తర్వాత బయట పెట్టడం. ఇక్కడే ఖచ్చితంగా కుట్ర కోణం ఉందని అనుమానాలు బలపడుతున్నాయి. ఇక్కడ అసలైన, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బ్లడ్ శాంపిలే తీసుకోకుండా, బ్లడ్ రిపోర్ట్ పాజిటివ్ గా వచ్చిందని ఈగల్ ఎస్పీ ప్రకటించడం. చివరికి రిమాండ్ రిపోర్టులో కూడా ఎక్కడ కూడా బ్లడ్ టెస్ట్ ప్రస్తావన లేదు. కేవలం యూరిన్ టెస్టు అని మాత్రమే ఉంది. మరి బ్లడ్ టెస్ట్ చేయకుండానే పాజిటివ్ వచ్చింది అని ఎస్పీ ఎలా చెప్పారు ? ఇక్కడ అనేక సందేహాలు.. అనేక అనుమానాలు... పాజిటివ్ వచ్చింది యూరిన్ టెస్ట్ లోనా? లేదా బ్లడ్ టెస్ట్ లోనా? ఏలూరు ఎంపీ యూరిన్ శాంపిల్ ఎక్కడికి తీసుకెళ్లారు? పాజిటివ్ రావడం కోసం అందులో ఏదైనా కలిపారా? అయితే ఏలూరు ఎంపీ పై డ్రగ్ ముద్ర వేసేందుకు తీవ్రంగా ప్రయత్నించిన ఎస్పీ గిరిధర్ ఒకచోట పప్పులో కాలువేసారు. అదే.. బ్లడ్ టెస్ట్ లో ఏలూరు ఎంపీ కి పాజిటివ్ వచ్చిందని చెప్పడం. ఇక్కడే కచ్చితమైన కుట్ర ఉందని, ఇందులో ఈగల్ ఎస్పీ గిరిధర్ పాత్ర ఉందని అనుమానాలకు బలం చేకూరుతోంది . బ్లడ్ శాంపిల్ తీసుకోకుండానే, బ్లడ్ రిపోర్టులో పాజిటివ్ వచ్చిందని చెప్పిన ఎస్పీ, అదే నిజమైతే బ్లడ్ శాంపిల్ రిపోర్టు బయటపెట్టాలి.పొలిసు విచారణ ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత ఎంపీ రెండు గుర్తింపు పొందిన ప్రముఖ ల్యాబుల్లో ?సొంతంగా యూరిన్ టెస్టు చేయించినట్లు తెలిసింది. .. ఆ రిపోర్టు కాపీలను కూడా మనకు దొరికాయి. వీటిలో “నెగెటివ్” గా రిపోర్టు రావడం మీరు చూడొచ్చు... వీటితోపాటు, ఎంపీ పై కుట్ర కోణం అనుమానాలు రేగటానికి మరో బలమైన కారణం ఉంది.అదే, ఎంపీ ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం. ఇది కూడా మనకు వచ్చింది.నాలుగేళ్ళ కిందట ఎంపీకి హార్ట్ ఆపరేషన్ జరిగింది. దీనికి సంబంధించిన రిపోర్టులు కూడా ఉన్నాయిఅయన ఇప్పటికీ రెగ్యులర్ గా మందులు వాడుతున్నారు. గుండె సమస్య ఉన్న వ్యక్తి కొకైన్ లాంటి డ్రగ్స్ వాడటం సాధ్యమేనా? సాధారణ మనిషి గుండె నిమిషానికి 70 నుంచి 100 సార్లు కొట్టుకుంటుంది. డ్రగ్స్ తీసుకున్నప్పుడు 150 నుంచి 200 వరకూ వెళ్ళిపోతుందని వైద్యులు చెబుతారు... మరి గుండె సమస్య ఉన్న వ్యక్తి డ్రగ్స్ తీసుకోవడం ఏ విధంగా సాధ్యం?

ఇప్పుడు తేలాల్సిన విషయాలు

1) ఎంపీ పై డ్రగ్ ముద్ర వేయాలనే కుట్ర వెనుక ఎవరున్నారు?

2) అసలు తలసాని అల్లుడు అని తెలుసుకున్న తర్వాతే ఎస్పీ 2వ సారి టెస్ట్ కు ఆదేశించారా? దానికి కారణం ఏంటి?

3) ఎస్పీ ఏలూరు ఎంపీ గురించి.. తలసాని అల్లుడు అంటూ ఫోన్ లో చెప్పిందేవరికి?

4) పాజిటివ్ వచ్చింది యూరిన్ టెస్ట్ లోనా? లేదా బ్లడ్ టెస్ట్ లోనా?

5) 2వ సారి కూడా యూరిన్ టెస్ట్ చేసి, బ్లడ్ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిందని ఎందుకు చెప్పాల్సివచ్చింది?

6) అసలు బ్లడ్ టెస్ట్ చేస్తే రిమాండ్ రిపోర్ట్ లో, ఈఎఖీ లో బ్లడ్ టెస్ట్ గురించి ఎందుకు రాయలేదు.

7) కొకైన్ తీసుకున్నారని ఒక పక్క పోలీసులు చెబుతూ, ఈఎఖీ లో కొకైన్ తీసుకున్న ఆనవాళ్లు లేవని చెప్పటం కుట్ర కాదా?

8) యాంఫిటమిన్ , మెథా యాంఫిటమిన్ వంటి ఆనవాళ్లు ఏవిధంగా నిర్ధారించారు ?

9) గుండె సంబంధిత, ఒబెసిటీ, డిప్రెషన్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలకు వాడే మందుల వాళ్ళ కూడా యాంఫిటమిన్ , మెథా యాంఫిటమిన్ వంటి ఆనవాళ్లు కనిపించే అవకాశం ఉందని తెలిసి కూడా డ్రగ్స్ తీసుకున్నారని ఎలా ప్రకటించారు ?

10. గుండె ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి కొకైన్ లాంటి డ్రగ్ తీసుకుంటే బతుకుతాడా?

11. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ పై చేసిన కుట్ర వెనుక అసలు సూత్రధారులెవరు? పాత్రధారులెవరు?

12. రాజకీయ చదరంగంలో చేయని నేరానికి ఏలూరు ఎంపీ బలయ్యారా?

# ఇచ్చిన హామీలే కాదు, ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తుంది కూటమి ప్రభుత్వం

## డిసిసిబి ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ,కడప జిల్లా,బద్వేల్ నియోజకవర్గం,బద్వేల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెడుతున్న దివ్యాంగ శక్తి పథకం బద్వేల్ లో అట్టహాసంగా ప్రారంభించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆర్డీవో చంద్రమోహన్ ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉగాది కానుకగా, రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని నేడు మంగళగిరిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటి వరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించింది కూటమి ప్రభుత్వం. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకే లబ్ధి చేకూరుతుందిదివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది చేకురనుంది. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ ఇవ్వనున్నారని తెలియజేశారు.దివ్యాంగులతో పాటు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ,బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ బస్సులో జిల్లా సరిహద్దు ప్రాంతం పిపి కుంట వరకు ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్ర మోహన్ గారు,బద్వేలు డిపో మేనేజర్ కన్యాకుమారి గారు,యూనియన్ చైర్మన్ ఓబులేసు,తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్,బాదిరెడ్డి వీరారెడ్డి,బద్వేలు మున్సిపాలిటీ పట్టణం మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, అట్లూరు మండల ఇంచార్జి ఎంపీపీ పోతిరెడ్డి రెడ్డియ్య, పోరుమామిళ్ల మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్


## నేటి నుండి 27.03.2026 వరకు సూర్య దేవాలయంలో మహా గౌరీ అమ్మవారికి శ్రీదేవి వసంత నవరాత్రి పూజలు...

విభారే న్యూస్ మార్చి 18 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్తశ్రీ మాత్రే నమః శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో 19-03-2026 గురువారం నుండి 27-03-2026 శుక్రవారం పర్యంతం (ఉగాది నుండి శ్రీ రామ నవమి వరకు) శ్రీ



సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహా గౌరీ అమ్మవారికి శ్రీదేవి వసంత నవరాత్రి పూజలు జరుగును. యమ దంష్ట్రలుగా పిలువబడే ఈ వసంత ఋతువు ప్రారంభంలో అమ్మవారి అర్చన ఉపాసనలచే సకల దోష పరిహారము కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగి లలితామహా త్రిపుర సుందరి దేవి అనుగ్రహం సిద్ధిస్తుంది. భక్తులు ఉదయం, సాయంకాలములలో సహస్రనామార్చన స్వయంగా చేసుకొనవచ్చును. తొమ్మిది రోజులు చండి హోమం (నవచండీ)జరుగును. 19-03-2026 గురువారం నుండి 27-03-2026 శుక్రవారం వరుకు 9 రోజులు చండీ హోమం జరుపబడును. 27-03-2026 శుక్రవారం వసంత నవరాత్రులు మరియు నవ చండీ హోమం ముగింపు సందర్భంగా మహా పూర్ణాహుతి జరుగును .ప్రతి రోజు ఉదయం 11 గంటలకి చండీ హోమం ప్రారంభం అవును .చండీ హోమం ప్రధానంగా -3000/- తొమ్మిది రోజులకు చండి హోమం సంకల్పమునకు -516/- ఒక్క రోజు హోమ సంకల్పమునకు -116/- 9 రోజుల పూజకు సంకల్పమునకు -300/-సంప్రదించవలసిన నెం:-డి.లక్ష్మీనరసింహ శర్మ 8008774086..ఫోన్ పే గూగుల్ పే నెంబరు..8896123777..

## శ్రీశైలం పర్యటనలో జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 18-శ్రీశైలం పర్యటన నిమిత్తం విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ కిషోర్ రహత్కర్ గారికి జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు పూలమొక్క అందజేసి ఆమెను ఆత్మీయంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ గారు, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజారెడ్డి గారు కూడా హాజరై స్వాగతం తెలిపారు. అధికారులు పర్యటన ఏర్పాట్లు సమగ్రంగా నిర్వహించగా, మహిళా సంక్షేమం, భద్రతకు సంబంధించి పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా అధికారులకు వివరిస్తూ, సంబంధిత విభాగాలతో సమన్వయం పెంపు అవసరాన్ని సూచించారు. ఈ పర్యటన ద్వారా మహిళల సమస్యలపై అవగాహన పెంపుతో పాటు, పరిష్కారాల దిశగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కు ఎస్పీ స్వాగతం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 18:నంద్యాల జిల్లాలోని శ్రీశైలం పర్యటన నిమిత్తం విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ కిషోర్ రహత్కర్ గారిని జిల్లా పోలీసు శాఖ తరఫున నంద్యాల ఎస్పీ సునీల్ షొరాణ్ ఘనంగా స్వాగతించారు. శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, మహిళల రక్షణకు చేపడుతున్న చర్యలపై ఎస్పీ వివరణ ఇచ్చారు. జిల్లాలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యటన సందర్భంగా ఛైర్‌పర్సన్ వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా సూర్యనారాయణమూర్తికి విశేష పూజలు..



విభారే న్యూస్ మార్చి 18 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్త శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో 19/03/2026 గురువారము స్వస్తి శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం లో స్వామి వారి మూలమూర్తికి ఉదయం6.30 ని లకు. సుగంధ ద్రవ్యాలతో పురుష సూక్త,శ్రీ సూక్త,మహా సౌర అభిషేకం విశేషం గా జరుగనుంది కావున భక్తులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ సూర్య నారాయణ స్వామి కృపకు పాత్రులుకాగలరుఅభిషేక సంకల్పం-116ప్రధానముగా అభిషేకం -1116సంప్రదించవలసిన నెం-9866800220798101 2787..ఫోన్ పే గూగుల్ పే నెంబరు..8896123777ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388..

## నేడు ఉగాది పర్వదినం సందర్భంగా దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు...



విభారే న్యూస్ మార్చి 18 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్తశ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి దివ్య ఆశీస్సులతో స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం 19-03-2026, గురువారము మొదలగుచున్న కారణంగా ఈ సంవత్సరమునకు రాజు గురువు. జూన్ 2 వ తారీఖు నుండి గురువు తన ఉచ్ఛ రాశి కర్కాటకం లో సంచరించును కనుక ఉగాది రోజు, ఈ సంవత్సరము గురు దత్తాత్రేయ స్వామి వారి సేవ చేసికొనిన వారికి జాతకమునందలి దోషములు నివారణ అగును. ముఖ్య సేవలు:--దత్త ఫలము..........100/-దత్త రక్ష................100/-తైలాభిషేకం...........200/-దత్త హోమము........6000/-కాగడహారతి..........116/-ఊంఝల్ సేవ.........200/-మౌన పూజ............300/-సంవత్సర పూజ......3000/-తైల సమర్పణ........2000/-వివరములకు సంప్రదించగలరు.ప్రద్యుమ్న కుమార్ శర్మ9440616198ఫోన్ పే గూగుల్ పే నెంబర్..8896123777..

## గ్యాస్ సమస్యలకు 1967కు ఫిర్యాదు--

**అర్బన్ తాసిల్దార్ శ్రీనివాసులు--**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 18-గృహావసరాల కోసం ఎల్పీజీ గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని, అవసరానికి మించి సిలిండర్ బుకింగ్లు చేయొద్దని నంద్యాల అర్బన్ తాసిల్దార్ శ్రీనివాసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం తాసిల్దార్ ఒ ప్రకటన లో తెలిపారు. గ్యాస్ సరఫరా, బుకింగ్ వివరాలను ఇకపై పారదర్శకంగా విడుదల చేస్తామని తెలిపారు.పాఠశాలలు, ఆసుపత్రులు, వసతిగృహాల్లో వంట గ్యాస్ కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎక్కడైనా గ్యాస్ సరఫరా సమస్యలు ఎదురైతే 1967 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.దీపం లబ్ధిదారులకు సంబంధించిన ఈ-కేవైసీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు స్వర్ణ కార్యాలయాల సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తాసిల్దార్ శ్రీనివాసులు వెల్లడించారు. ప్రజలు అపోహలు నమ్మకుండా అవసరానికి అనుగుణంగా మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని మరోసారి కోరారు.

## దివ్యాంగ శక్తి పథకం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సిరి..-

**కార్యక్రమానికి హాజరైన కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు..**



విభారే న్యూస్ మార్చి 18 కర్నూలు జిల్లా ప్రతినిధి..నేడు కర్నూలు బస్ స్టేషన్ నందు దివ్యాంగుల ఉచిత ప్రయాణానికి ఉద్దేశ్యించిన "దివ్యాంగ శక్తి పథకం" జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం దివ్యాంగులకు ఎంతో లబ్ది చేకూరుస్తుందని, దివ్యాంగ శక్తి పథకం విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివ్యాంగుల ఉచిత ప్రయాణానికి ఉద్దేశ్యించిన"దివ్యాంగ శక్తి పథకం" ను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కర్నూలు టి.డి.పి. అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, దివ్యాంగులు ఈ పథకానని వినియోగించుకోవాలని కోరారు.ఆర్టీసి ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ,గతంలో దివ్యాంగులు 50% చార్జితో ప్రయాణించేవారని, కాని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకంతో, 40% శాతం డిజేబులిటీ కలిగిన దివ్యాంగులు పూర్తిగా ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలియజేశారు.విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు ఎల్లప్ప మాట్లాడుతూ, దివ్యాంగులు అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తున్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం వారికి ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్నూలు-1 డిపో మేనేజరు శ్రీమతి సుధారాణి, ఏ.టి.యం. (కమర్షియల్) శ్రీమతి దీప్తి సుజన, కర్నూలు-1, కర్నూలు-2 డిపోల ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్‌తో పాన్ దరఖాస్తు మార్చి 31 వరకే..

సాధారణంగా ఎవరైనా కొత్త పాన్ కార్డు పొందాలనుకుంటే దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు కాపీని జత చేస్తే సరిపోతుంది. అయితే రాబోయే ఆర్థిక సంవత్సరం నుంచి అలా కుదరదు. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత కొత్త పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డుతో పాటు అదనపు డాక్యుమెంట్లను కూడా జత చేయాల్సి ఉంటుంది. కేవలం ఆధార్‌తోనే పాన్ పొందాలనుకుంటే మాత్రం మార్చి 31వ తేదీయే తుది గడువు అని కేంద్రానికి చెందిన కామన్ సర్వీస్ సెంటర్ తెలిపిందిబ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి పాన్ కార్డు అత్యంత కీలకమనే సంగతి తెలిసిందే. ఇప్పటివరకు నూతన పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు కాపీ ఇస్తే సరిపోయేది. అయితే ఏప్రిల్ 1 నుంచి ఆధార్‌తో పాటు బర్త్ సర్టిఫికెట్, ఓటర్ ఐడీ కార్డు, మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి వాటిల్లో ఏదో ఒకటి జత చేయాల్సి ఉంటుందిఏప్రిల్ ఒకటి తర్వాత పాత పాన్ దరఖాస్తు ఫారాలను కూడా అనుమతించేది ఉండదని కామన్ సర్వీస్ సెంటర్ పేర్కొంది ఏప్రిల్ 1 నుంచి పాన్ దరఖాస్తు ఫారాలు కూడా మారతాయని, కొత్తవి అందుబాటులోకి వస్తాయని కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 18 :- దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "దివ్యాంగ శక్తి" ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100 శాతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గి, స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య అవసరాల కోసం ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ పిడబ్ల్యూడీ చట్టంలోని 21 రకాల వైకల్యాలు ఉన్న దివ్యాంగులు సిటీ, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ తదితర బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. సహాయకులకు 50 శాతం రాయితీ, ఏసి, డీలక్స్ బస్సుల్లో దివ్యాంగులకు 50 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి, జాయింట్ కలెక్టర్ దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు.

## దివ్యాంగులకు పండుగ కిట్లు పంపిణీ--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 18-ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం ఐఎంఏ ఆధ్వర్యంలో 30 మంది పేద దివ్యాంగులకు పండుగ సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మహమ్మద్ రఫీ సౌజన్యంతో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ఐఎంఏ తరపున నిరంతరం సహకారం అందిస్తామని తెలిపారు. పండుగల సందర్భంలో పేద దివ్యాంగులకు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది గ్రీటింగ్స్ ఆవిష్కరణ--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 18-జమాఅతె ఇస్లామి హింద్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది గ్రీటింగ్ కార్డులను నంద్యాల అధ్యక్షుడు అబ్దుల్ సమద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ విదేశాల్లోని తెలుగు ప్రజలకు, ముఖ్యంగా నంద్యాల వాసులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.శాంతి, సామరస్యం



నెలకొనాలని ఆకాంక్షిస్తూ కొత్త సంవత్సరాన్ని శుభ సంకల్పంతో ఆహ్వానిస్తున్నామని సమద్ అన్నారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, తాతిరెడ్డి తులసీ రెడ్డి, సుబ్బ గురుమూర్తి, చింతల మోహన్ రావు, న్యాయవాది దుర్గా ప్రసాద్, ఎస్పై తదితర ప్రముఖులను కలిసి గ్రీటింగ్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ప్రముఖులు ప్రశంసిస్తూ, హిందూ ముస్లిం ఐక్యతకు ఇది నిదర్శనమన్నారు. కార్యక్రమంలో హాఫీజ్ షోయబ్, సలీం, ముహమ్మద్ షఫీ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ కిట్లు పంపిణీ---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 18: పవిత్ర రంజాన్ సందర్భంగా నిరుపేద కుటుంబాలు కూడా ఆనందంగా ఈద్ పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో చాంద్ బడా ఎస్‌డీపీఐ నాయకులు, జోయా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఈద్ కిట్లు పంపిణీ చేశారు.జోయా హెల్పింగ్




హ్యాండ్స్ సభ్యురాలు పూల జరీన మాట్లాడుతూ పండుగకు అవసరమైన 9 రకాల సరుకులతో కిట్లను అందజేశామని తెలిపారు. ఎస్‌డీపీఐ నాయకుడు కరిముల్లా మాట్లాడుతూ రంజాన్ దానం, దయకు ప్రతీక అని, గత ఐదేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం 60కి పైగా కిట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, ఇశ్రాత్, ఫారుక్, సుహేల్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**